క్లుప్తంగా

సమస్య పరిష్కారానికి కృషి



డబుల్ లైన్ పనుల స్థలాన్ని రైతుతో కలిసి పరిశీలిస్తున్న తహసీల్దార్, నగర పంచాయతీ చైర్మన్

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామ రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. గ్రామ సమీపాన జరుగుతున్న రైల్వే డబుల్ లైన్‌పనుల్లో కాలువలు ఎత్తులో నిర్మించడంతో పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని రైతులు విన్నవించిన నేపథ్యంలో మంగళవారం తహసీల్దార్, నగర పంచాయతీ చైర్మన్ అక్కడికి వెళ్లి పరిశీలించారు. సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మధు, రైతులు కేశాలు, సర్వేయర్లు జ్యోత్స్న, అన్నారావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

డోన్ : స్థానిక 22, 23వ వార్డులో సీఎం డీఎఫ్ గ్రాంట్ కింద రూ.15లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్లు శరత్‌బాబు, మహేశ్వరరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్ సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమిపూజ చేశారు. రెండు వారాల్లో పనులు పూర్తిచేస్తామని కౌన్సిలర్లు, కాంట్రాక్టర్ గోవిందరాజులు తెలిపారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ



ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

డోన్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ డివిజన్ క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ అనురాధ చేతుల మీదుగా గర్భిణులు, బాలింతలు, రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన సోమేశ్వరి ఆర్థిక సాయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు ఆదాము, ఉపాధ్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జాన్సన్‌బాబు, కోశాధికారి ఇర్మియా, సభ్యులు పవన్ కుమార్, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ షాపులో చోరీ

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లలోని పశువైద్యశాల ఎదురుగా ఉన్న ఐరన్, సిమెంట్ షాపులో మంగళవారం తెల్లవారు జామున చోరీ జరిగింది.గుర్తు తెలియని వ్యక్తి ముఖం కనిపించకుండా కప్పుకొని రేకుల షెడ్డు సైడ్ భాగంలో రేకును తొలగించి లోపలికి వెళ్లాడు. క్యాష్ కౌంటర్‌లోని నగదుతోపాటు గాజుతో ఏర్పాటు చేసిన హుండీని తీసుకెళ్లాడు. దాదాపు రూ.10 వేలను దోచుకెళ్లాడు. ఉదయం యథావిధిగా యజమాని నాగేశ్వరరెడ్డి షెట్టర్ ఎత్తి లోపలికి వెళ్లి చూడగా సైడ్ రేకు తొలగించినట్లు గుర్తించాడు. బాధితుడు విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించా రు. షాపు యజమాని ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాడు. దొంగ కదలికలు సీసీ ఫుటేజీల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎత్తుగా ఉన్న దొంగ ముఖం కనిపించకుండా జాగ్రత్త పడ్డాడు.

సీఐ ప్రియతం రెడ్డికి అవార్డు



మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సీఐ

బేతంచెర్ల: జిల్లా కేంద్రం నంద్యాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, డిప్యూటీ సీఎం అంజద్ బాషా, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ చేతుల మీదుగా సీఐ ప్రియతం రెడ్డి అవార్డు అందుకున్నారు. అందరి సహకారంతో జిల్లా స్థాయిలో అవార్డు అందుకున్నాని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

రూ. 50 వేలు విరాళం

డోన్ టౌన్ : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవి చరిత్ర చాటేలా చిత్ర పటాలను ఏర్పాటుకు పట్టణానికి చెందిన దుర్గం అంబికేశ్వరశెట్టి, శ్రీలేక దంపతులు విరాళంగా ప్రస్తుతం రూ.50 వేలు అందించినట్లు ఆవోపా సంఘం కార్యదర్శి జొన్నల గడ్డ శ్రీనివాసులు తెలిపారు. అమ్మవారిశాలలోని బాల్కానీ చుట్టూ అమ్మవారి చరిత్ర తెలిపేలా రంగు రంగుల చిత్ర పటాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి భక్తులు సూచనలు చేయాలని కోరారు.



ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి



తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన దృశ్యం



మాజీ సైనికులను సన్మానించిన దృశ్యం



పతాకావిష్కరణ చేస్తున్న జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి



జూనియర్ సివిల్ కోర్టులో జెండావందనం చేస్తున్న న్యాయమూర్తి అబ్దుల్ రహిమాన్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. డోన్, బనగానపల్లె నియోజవర్గ కేంద్రాలతోపాటు మండల కేంద్రాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాయాలు, స్కూళ్లు, స్వచ్ఛంద సంస్థలలో పంద్రాగాస్టు వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు జెండాలు ఎగరవేశారు. మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

- ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ రమాదేవి



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలలో జెండావిష్కరణ చేస్తున్న ఉపసర్పంచ్ సూర్యనారాయణరెడ్డి



అమడాలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



సంజామలలో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



పాఠశాలలో పిరమిడ్ చేస్తున్న బాలికలు

కోవెలకుంట్ల: స్వాతంత్ర్య సమరయోధులు, అమరుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అబ్దుల్ రహిమాన్ పిలుపునిచ్చారు. జూనియర్ సివిల్ కోర్టులో జెండా ఎగురవేసిన జడ్జి మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. మార్కెట్ యార్డులో చైర్‌పర్సన్ కానాల కామేశ్వరమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి ఎంపీడీఓ రాధికతో కలిసి జెండా ఆవిష్కరించారు. పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ నారాయణరెడ్డి, సెబ్ కార్యాలయంలో సీఐ బాషా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పకుమారి జెండా ఎగుర వేశారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సుధాకర్, ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో డీఈ సునీల్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్టర్ సర్వేశ్వర నాథ్, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ సురేష్, కోవెలకుంట్ల, రేవనూరు పోలీస్‌స్టేషన్లలో ఎస్‌ఐలు వెంకటరెడ్డి, కల్పన, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏడీఈ ఖాజావలి, ఆర్టీసీ డిపోలో మేనేజర్ తిరుపతయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి జెండా ఎగురవేశారు.

బనగానపల్లెరూరల్: స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి కిశోర్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను జడ్జీ గుర్తు చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మానసవీణ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసారి యల్లమ్మ, మార్కెట్ యార్డులో చైర్మన్ దీవెనమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ శ్రీధర్‌గుప్తా జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా సర్కిల్ కార్యాలయంలో సీఐ తిమ్మారెడ్డి, బ కార్యాలయంలో సీఐ సుభాషిణి, బనగానపల్లె, నందివర్గం పోలీసు స్టేషన్లలో ఎస్‌ఐలు రామిరెడ్డి, వీరాంజనేయులు, రామాంజనేయరెడ్డిలు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ స్వరూప మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు.

సంజామల: మండల కేంద్రం సంజామల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాగకుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ పోచా రమాదేవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాష్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ పోచా శీలా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పేరుసోముల జెడ్పీ హెచ్‌స్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి వైస్ ఎంపీపీ చిన్న బాబు జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాకు గౌవరవందన చేస్తున్న జడ్జి కిశోర్‌కుమార్

బేతంచెర్ల : మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షుడు బుగ్గన నాగభూషణం రెడ్డి జెండాను ఆవిష్కరించారు. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలం రెడ్డి జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాను ఎంపీపీ, చైర్మన్ గుర్తు చేశారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రియతం రెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏడీ మధుసూధన్‌రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల్లో ఓఎస్డీ రాజశేఖర్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ రుద్రవరణం నారాయణ జెండాలను ఆవిష్కరించారు. నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, ఇబ్రహీమ్, మధు, శకుంతల, మహేశ్వరీ, షేక్ ముబీనా, నాగజ్యోతి ఆధ్వర్యంలో మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు.

ప్యాపిలి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీరాములు జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజా రూపారాణి జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

కొలిమిగుండ్ల: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అవుకు: ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవమని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి జెండా ఆవిష్కరించి అమరుల త్యాగాలను గుర్తు చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుచేస్తూ నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

డోన్ : స్థానిక సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ హనీషా, జూనియర్ సివిల్ సడ్జి రాహుల్ అంబేద్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. అదేవిధంగా డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటరెడ్డి, పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ ప్రవీన్‌కుమార్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.



సబ్‌కోర్టులో జెండా ఎగురవేస్తున్న జడ్జి తంగమణి



డీఎస్పీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి



ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంపై జెండా ఎగురవేస్తున్న దృశ్యం



బనగానపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కాటసాని ఓబులరెడ్డి



మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న ఎంపీపీ మానసవీణ



జాతీయ జెండాకు గౌరవవందన చేస్తున్న గుండం శేషిరెడ్డి, సర్పంచ్ సుమలత



కొలిమిగుండ్లలో జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ రమేష్‌రెడ్డి



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

భరత నాట్యంలో ప్రతిభ చాటిన తండా విద్యార్థులు

బేతంచెర్ల: జిల్లా కేంద్రం నంద్యాలలో జరిగిన స్వాతంత్ర్య దినోవత్సవేడుకల్లో బుగ్గానిపల్లె తండా విద్యార్థులు మౌనిక బాయి, కనక బాయి భరత నాట్యంలో ప్రతిభ చాటి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, డిప్యూటీ సీఎం అంజద్ బాషా, కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, డీఈఓ సుధాకర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.



మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

బీసీ హాస్టల్ తనిఖీ

సంజామల: సంజామలలోని బీసీ హాస్టల్‌ను మంగళవారం ఎంపీపీ పోచా రమాదేవి ఎంపీడీఓ నాగకుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. భోజనం రుచిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను ఎంపీపీ అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని గుర్తు చేశారు. క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, పరిష్కార చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తెలిపారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ పోచా రమాదేవి

డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి అవార్డు

డోన్ టౌన్: జిల్లా కేంద్రం నంద్యాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి ఉత్తమ అధికారిగా ఉప ముఖ్యమంత్రి అంఆద్‌భాషా, కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. డీఎస్పీకి పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐలు శరత్ కుమార్‌రెడ్డి, నగేష్, సుధాకర్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఎస్పీ

శ్రీ రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

డోన్ టౌన్ : మండల పరిధిలోని దొరపల్లె గ్రామ సమీపాన కట్ట వద్ద వెలసిన శ్రీ రేణుకా యల్లమ్మకు మంగళవారం అధిక ఆషాడమాసం పురష్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన రాచుట్టి మద్దిలేటి నాగమ్మ దంపతుల కుమారుడు, కోడలు రాచుట్టి బుజ్జి, కిష్టమ్మ దంపతుల ఆధ్వర్యంలో గ్రామస్తులు, భక్తులు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతులు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

క్రికెట్ బ్యాట్ల పంపిణీ



క్రికెట్ బ్యాట్‌లు అందజేస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె: పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో మంగళవారం ఎమ్మెల్యే తనయుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ఓబురెడ్డి క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. బనగానపల్లెతో పాటు అవుకు, సంజామల చెందిన జట్లకు ఆయన క్రికెట్ బ్యాట్‌లు అందజేశారు. క్రీడాకారులను తమ వంతుగా ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా ఓబులరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అత్తార్ జాహిద్‌హుస్సేన్, శంకర్‌రెడ్డి, హరిష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న హెడ్‌కానిస్టేబుల్

కోవెలకుంట్ల: స్థానిక సర్కిల్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఇబ్రహీం(మున్నా)కు ఉత్తమ కానిస్టేబుల్‌గా అవార్డు దక్కింది. సర్కిల్‌లోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగే దొంగతనాల కేసులను చేధించేందుకు కృషి చేసిన సేవలను గుర్తించి పంద్రాగస్టు సందర్భంగా అవార్డు దక్కింది. మంగళవారం నంద్యాలలో ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఏఎస్పీ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వాహనాల తనిఖీ

కోవెలకుంట్ల: స్థానిక కోవెలకుంట్ల– నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలోని పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఎస్‌ఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె, జమ్మలమడుగు ప్రాంతాలవైపు వెళ్లే వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించారు.ఆర్సీ, లైసెన్స్ తదితర రికార్డులు లేని వాహన చోదకులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వాహన చోదకులు ట్రాఫిక్‌నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

ఉత్తమ మండల పరిషత్‌గా బనగానపల్లె

బనగానపల్లె: అభివృద్ధి పనులతో పాటు వివిధ సంక్షేమ పథకాల అమలులో ముందజలో ఉన్న బనగానపల్లె మండలం ఉత్తమ మండల పరిషత్‌గా ఎంపికయ్యింది. ఈ మేరకు మంగళవారం నంద్యాలలో జరిగిన 77వ స్వాతంత్ర వేడుకల్లో ఎంపీడీఓ శివరామయ్యకు ఉత్తమ మండల పరిషత్ అవార్డును డిప్యూటీ సీఎం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంజాద్‌బాషా, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానిసామూన్ ప్రశంసాపత్రం, అవార్డు అందజేశారు. వరసగా రెండేళ్లు ఉత్తమ మండల పరిషత్‌గా ఎన్నికవ్వడం సంతోషకరమని, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితోపాటు అధికారుల సహకారంతో ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు.



డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎంపీడీఓ శివరామయ్య

నియోజకవర్గంలో ఒక్క చోటే ఉప ఎన్నిక

కొలిమిగుండ్ల: పంచాయితీల్లో ఖాళీ ఏర్పడిన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు నియోజకవర్గంలో ఒక్క చోట మాత్రమే ఎన్నిక అనివార్యమైంది. కొలిమిగుండ్ల, అవుకు మండలాల్లో కనకాద్రిపల్లె, అన్నవరం సర్పంచ్ స్థానాలతో పాటు నియోజవర్గ వ్యాప్తంగా 14 వార్డు స్థానాలకు ఇటీవలనే ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆయాచోట్ల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. సోమవారం అన్ని చోట్ల నామినేషన్లను అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో రెండు సర్పంచ్ స్థానాలు, 13 వార్డు స్థానాలు ఏకగ్రీవం కావడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అయితే బెలుం నాల్గవ వార్డు స్థానం ఏకగ్రీవం అవుతుందని అందరూ అనుకున్నా ఉప ఎన్నిక అనివార్యమైంది. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులుగా కొండా మహేశ్వరి, టీడీపీ మద్దతుదారులుగా రాములమ్మ పోటీలో ఉన్నారు. ఈనెల 19న ఎన్నికలు జరుగనున్నాయి. నాల్గవ వార్డుకు సంబంధించి 234 మంది ఓటర్లు ఉన్నారు. మహేశ్వరికి ప్రెషర్ కుక్కర్, రాములమ్మకు గొను గుర్తును అధికారులు కేటాయించారు.

ఐకమత్యంగా అభివృద్ధికి కృషి చేయాలి

- ఎంపీపీ పోచా రమాదేవి

సంజామల: ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల అభివృద్ధికి ఐకమత్యంగా కృషి చేయాలని ఎంపీపీ పోచా రమాదేవి సూచించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ నాగకుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఎంపీపీ పోచా రమాదేవి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సాకారం చేశారని, అదేస్ఫూర్తితో పల్లెల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. మండల కేంద్రం సంజామలలోని బీసీ హాస్టల్‌కు ప్రహరీ, అదనపుగది ఏర్పాటు చేయాలని వార్డెన్ మునిరాజు ఎంపీపీని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మోహన్ రావు, తహసీల్దార్ మల్లికార్జున రావు, వైస్ ఎంపీపీ చిన్న బాబు, రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు అసద్ అల్లిఖాన్,రమాదేవి,వెంకటయ్య,ఏఓ సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ విజయకుమార్‌రెడ్డి, ఈఓ పాపరాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పోచా రమాదేవి